క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పెద్దపప్పూరు: జె.కొత్తపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

నేడు పింఛన్ల పంపిణీ

గుంతకల్లుటౌన్: పట్టణంలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద కొత్తగా పింఛన్లు మంజూరైన 393 మందికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి గురువారం సొమ్ము పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెన్షన్ల వారోత్సవాల్లోభాగంగా కౌన్సిల్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయాల సిబ్బంది పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండ



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో పామిడికి చెందిన షంశాద్‌కు రూ.1.20 లక్షలు, కొండాపురానికి చెందిన బాదుల్లాకు రూ.10 వేలు, గుంతకల్లుకు చెందిన సులోచనకు రూ.30 వేలు, గుత్తికి చెందిన రామ్మోహన్‌కు రూ.60 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వైవీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డంపింగ్ యార్డ్ తనిఖీ

టౌన్ : స్థానిక కడప రోడ్డులోని మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను బుధవారం మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా తనిఖీ చేశారు. పట్టణం చెత్త సేకరణ ద్వారా వస్తున్న తడి, పొడి, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు వేరు చేసి డంపింగ్‌యార్డ్‌లో నిల్వ చేయాలని కమిషనర్ మున్సిపల్ కార్మికులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ



కలర్ ప్రింటర్ అందజేస్తున్న దృశ్యం

పుట్లూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పుట్లూరుకు చెందిన కుళ్లాయప్ప తన కుమారుడు నజీర్ వలి జ్ఞాపకార్థం రూ.16,500 విలువైన కలర్ ప్రింటర్‌ను అందజేశారు. ప్రింటర్‌ను విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి చేతుల మీదుగా హెచ్‌ఎం లక్ష్మీనరసింహకు అందించారు.

విద్యార్థినికి అభినందన

పామిడి: ఇటీవల బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో జూనియర్ బాలికల అండర్-18 విభాగంలో ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ విద్యార్థిని సోహానా దిలీషా బంగారు పతకం సాధించింది. దీంతో బుధవారం ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు విద్యార్థినిని అభినందించారు.

కొటేషన్ల సమర్పణకు నేడు ఆఖరు

గుత్తి రూరల్: తొండపాడు రంగనాథ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కొటేషన్లను గురువారం సాయంత్రంలోపు సమర్పించాలని ఆలయ కమిటీ చైర్మన్ వేల్పుల సోమశేఖర్ యాదవ్ తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీఓ సమావేశ భవనంలో బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక పింఛన్ మొత్తాన్ని విడతల వారీగా పెంచుతున్నారన్నారు. ఇందులో భాగంగా రూ.2,500 నుంచి రూ 2,750కు పెంచారన్నారు. ఎల్లో మీడియా, టీడీపీ పింఛన్లు తొలగించారని తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. గడిచిన మూడున్నరేళ్లలో 30 లక్షల మందికి పైగా కొత్త పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఆరు నెలలకోఆకసారి పింఛన్లపై సోషియల్ ఆడిట్‌ను ప్రభుత్వం జరుపుతుందని, అందులో భాగం గా కొంతమందికి అధికారులు నోటీసులు ఇచ్చారన్నారు. నోటీసులు తీసుకున్న వారిని అధికారులు విచారించి అర్హులైన వారికి పింఛన్లు పునరుద్ధరించారని తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన 259 మందికి పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు.

కాల్ సెంటర్ ప్రారంభం

మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. కాల్ సెంటర్ నుంచి ఎమ్మెల్యేనే ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలున్నాయా అంటూ ఆరా తీశారు. కార్య క్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, యాడికి సర్పంచు అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ వైస్ ఎంపీపీలు హసీనాబేగం, చెన్నప్ప, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ వెంకటేస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు భోగాతి బ్రహ్మానందరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



యాడికిలో నూతన పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పుట్లూరు: పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పచ్చ మీడియా ప్రచారం నమ్మొద్దు

• ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: పింఛన్లు తొలగిస్తున్నారంటూ పచ్చమీడియా, టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని ఎంపీ తలారి రంగయ్య ప్రజలను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి అధ్యక్షతన పింఛన్లు పంపిణీ చేశారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో అరకొరగా పించన్ల అందేవని, జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పింఛన్లను ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నారన్నారు. తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ యోగానందరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మరా బాబు..?

నార్పల: 'దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఏపీ సీఎం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నా టీడీపీ నేతలు ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని, ఇదేమి ఖర్మరా బాబు అంటూ' ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మండిపడ్డారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఫించన్ల పంపిణీ కార్యాక్రమానికి ఆమెతో పాటు ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్లు పొందాలన్నా అప్పటి నాయకుల వద్ద, అధికారుల వద్ద చేతులు కట్టుకొని పడిగాపులు కాసేవారన్నారు. కానీ ఇప్పుడు జగనన్న వలంటీర్ల సాయంతో ఇంటి వద్దే అందిస్తున్నారన్నారు. గుమ్మం వద్దకే వచ్చి పింఛన్లు అందించడం చరిత్రలో లేదన్నారు. రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మస్నీల సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు. సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, కో ఆప్షన్ షాబారా, మిద్దె కుళ్లాయప్ప పాల్గొన్నారు.

యల్లనూరు: అర్హులైన పేదలందరికీ పింఛన్లు అందిస్తామని ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద 203 మందికి కొత్త పింఛన్లను అందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో 39 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేవారని, జగనన్న ప్రభుత్వంలో 64 లక్షల పింఛన్లు అందిన్నారన్నారు. ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ సభభ్యుడు తిమోతి, సొసైటీ అధ్యక్షుడు కిరణ్, సర్పంచ్ ఓబులమ్మ, ఇన్‌చార్జి ఎంపీడీవో రామచంద్రారెడ్డి, విద్యాధికారి చంద్రశేఖర్, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐల బదిలీ

శింగనమల: నియోజకవర్గంలోని శింగనమల, నార్పల, పుట్లూరు ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ ఫక్కీరప్ప ఉత్తర్వులు జారీ చేశారు. శింగనమల పీఎస్‌లో పని చేస్తున్న జీ.దిలీప్‌కుమార్‌ను అనంతపురం స్పెషల్ బ్రాంచ్‌కు, స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న డీ.శ్రీనివాసులును శింగనమలకు ఎస్‌ఐగా నియమించారు. నార్పల పీఎస్‌లో పని చేస్తున్న య.వెంకటప్రసాద్‌ను పుట్లూరు పీఎస్‌కు, పుట్లూరులో పని చేస్తున్న ఎ.గురుప్రసాద్‌రెడ్డిని అనంతపురం స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. నార్పల పీఎస్‌కు అనంతపురం స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న ఎస్‌ఐ బి.రాఘవరెడ్డిని నియమించారు.

బెంగళూరులో పింఛన్ అందజేత



పింఛన్ అందిస్తున్న వలంటీర్ వెంకటేష్

పెద్దపప్పూరు: మండల కేంద్రానికి చెందిన పింఛన్‌దారుడు ఆదినారాయణ అనారోగ్యంతో బెంగళూరులో ఆపరేషన్ చేయించుకుని బంధువుల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ వెంకటేష్ బుధవారం బెంగళూరు వెళ్లి ఆదినారాయణకు పింఛన్ సొమ్ము అందించాడు. వెల్ఫేర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి వలంటీర్‌ను అభినందించారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి

తాడిపత్రిటౌన్: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆర్జాస్ స్టీల్ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ హెడ్ కె.ఎం.రామ్ సూచించారు. స్థానిక ఆటోనగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలకు బుధవారం సీఎస్‌ఆర్ పథకం ద్వారా 8 కంప్యూటర్లు, 80 బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమం కంపెనీ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీరస్వామి పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

పుట్లూరు: సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన గ్రామ సచివాలయం కన్వీనర్లు, వలంటీర్ల సమావేశానికి ఎమ్మెల్యేతోపాటు ఎంపీ తలారి రంగయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీల సిఫార్సు ఉంటే తప్ప ప్రభుత్వ పథకాలు అందేవి కావన్నారు. ప్రస్తుతం అర్హత ఉంటే వలంటీర్ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ టీ జగనన్న యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో వలంటీర్ల పాత్ర గొప్పదని కొనియాడారు. సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు రూ.3.30 లక్షల కోట్లు అందజేశారన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబు వస్తే కరువు మాత్రమే వచ్చేదని, ఇప్పుడు చంద్రబాబు అడుగుపెడితే ప్రాణాలు పోతున్నాయని విమర్శించారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



పుట్లూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజా సంక్షేమం వైపే జగనన్న అడుగులు

యల్లనూరు: ప్రతి ఒక్కరూ జగనన్న అడుగు జాడలో నడిచి....రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం ఎన్‌కే కాల్వ చెత్తసంపద కేంద్రం సమీపంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని, ఇందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు హయాంలో చేయలేని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్లలో చేసి చూపించారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు భోగాతి విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అందరం కష్టపడి 175 సీట్లను గెలిపించుకుందామన్నారు. ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ సభ్యుడు తిమోతి, సొసైటి అధ్యక్షులు కిరణ్, మండల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, బాలవెంకటరెడ్డి, రామాంజులరెడ్డి, జాఫర్, హరిశ్చంద్రారెడ్డి, సర్పంచులు ఓబులమ్మ ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: ప్రజలకు మంచి చేయడానికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో నిర్వహించిన సచివాలయ కన్వీనర్లు,వలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే 'గడప గడపకూ'



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు: సంక్షేమ లబ్ధిని వివరించడంతోపాటు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. కసాపురంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపను సందర్శించిన ఆయన మూడున్నరేళ్లలో ప్రభుత్వ అమలు చేసిన పథకాలను వివరించారు. గృహాలు మంజూరు చేయాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, వేలి ముద్రలు పడకపోవడంలో రేషన్ ఇవ్వడం లేదని తదితర సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వైవీఆర్ సంబంధింత విభాగాల అధికారులు, సచివాలయ ఉద్యోగులకు ప్రాధానత్య క్రమంలో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. అవినీతి లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా జమ చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయల అనిత, ఎంపీటీసీ జ్యోతి, ఎంపీపీ బి.మాధవి, వైస్ ఎంపీపీ చింబలి ప్రభావతి, జెడ్పీటీసీ కదిరప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బి.మోహన్‌రావు, మాజీ సర్పంచ్ తిక్కస్వామి, సీనియర్ నేత కోళ్లఫారం సుధాకర్‌రెడ్డి, నాయకులు రాయల సుధాకర్, సోమిరెడ్డి, బెస్త మనోహర్, గంతుల రామాంజనేయులు, వినోద్‌కుమార్‌రెడ్డి, త్యాగరాజు, మస్తాన్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



డ్రెయినేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: గన్నెవారిపల్లి కాలనీ, ఆవులతిప్పాయపల్లి సమీపంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమి పూజ చేశారు. గన్నెవారిపల్లి కాలనీలోని సాయి లక్ష్మి అపార్ట్‌మెంట్స్ తదితర వీధుల్లో దాదాపు రూ.18 లక్షలతో చేపట్టనున్న ఓపెన్ డ్రెయినేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీరాములు, జేఈ ఐజయ్య, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు జేసీ సూర్యనారాయణరెడ్డి, గురుప్రసాద్, కంబయ్య, రాంశేఖర్, సాగర్‌రెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటిని సంరక్షించుకుందాం....

వర్షపు నీటిని సంరక్షించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ఆలూరు గ్రామ పరిసరాల్లో దాదాపు 1,516 వందల హెక్టార్ల పరిధిలో డ్వామా ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో వాటర్‌షెడ్ పనులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి భూమిపూజ చేశారు. డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఏపీడీ వెంకటరత్నం, పీఓ పెద్ద ఈశ్వరయ్య, జేఈ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటరెడ్డి పుల్లారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం



అర్హుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శిస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని తెలిపారు. పట్టణంలోని 28వ వార్డు సచివాలయంలో వైఎస్సార్ ఆసరా అర్హుల జాబితాను ఆమె విడుదల చేసి నోటీసుబోర్డులో ప్రదర్శించారు. మహిళల చిరువ్యాపారాలకు అండగా నిలబడేందుకే ప్రభుత్వం ఆసరా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆసరా మూడవ విడత కింద మున్సిపాల్టీ పరిధిలోని 1,328 సంఘాలకు రూ.9.31 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవాని తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ కార్యదర్శి మన్సూర్, మెప్మా సీఓ వనజ, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

పెద్దపప్పూరు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. సోమనపల్లిలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం మూడున్నరేళ్లలో అందించిన లబ్ధిని వివరించారు. పథకాలు అందని వారు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్నివర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధితోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు పొందేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, ఎంపీటీసీ నారాయణ, వైఎస్సార్‌సీపీ పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, చిక్కేపల్లి రామేశ్వర్‌రెడ్డి, స్థానిక నేతలు రాజశేఖర్ నాయుడు, సుధాకర్‌నాయుడు, ఈశ్వరయ్య, కాకర్ల చిన్నరంగయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రావులుడికి గ్రామ సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి అన్యాయం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎంపీడీఓ కుళ్ళాయిస్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ కార్యవర్గ ప్రమాణం

తాడిపత్రి టౌన్ : స్థానిక మెయిన్ బజార్‌లోని ఆర్‌వీ స్వామి కళ్యాణ మండపంలో బుధవారం వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షుడు టంగుటూరు చంద్రశేఖర్, సెక్రటరీ చంద్రమౌళి, కోశాధికారి సుబ్బరత్నమయ్యతోపాటు కమిటీ సభ్యులు ప్రమాణంచేశారు. జిల్లా నాయకులు వెంకటశేషఫణి, సుబ్బరామయ్య, టీటీసీ జిల్లా చైర్మన్ బండారు శివకుమార్, రీజనల్ చైర్మన్ కుప్పం సత్యనారాయణ, రీజనల్ సెక్రటరీ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

రక్త నమూనాలు సేకరించాలి

గార్లదిన్నె: వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా రక్త నమూనాలు సేకరించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించారు. మలేరియా ప్రబలకుండా వైద్యసిబ్బంది ఫీవర్ సర్వే చేయాలన్నారు. డాక్టర్లు షమీన్‌తాజ్, గౌతమి, సీహెచ్‌ఓ లోక్‌నాథ్, ఏఎంఓ చంద్రశేఖర్, మలేరియా సూపర్‌వైజర్ నూర్‌బాషా పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

బుక్కరాయసముద్రం: సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సచివాలయం-4ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఉర్దూ స్కూలు తనిఖీ

తాడిపత్రి టౌన్: స్థానిక పడమర గేరిలోని మున్సిపల్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఆయాబ్ హుస్సేన్ తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరును పరిశీలించారు. హెచ్‌ఎం సయ్యద్ ఆఖ్తర్ హష్మీ ఉన్నారు. అనంతరం సీబీరోడ్డులో ఉర్దూ అకాడమీ నిర్వహణలో ఉన్న లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు.

కూలీల హాజరు పెంచండి

యల్లనూరు: ఉపాధి హామీ కూలీల హాజరును పెంచాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హార్టికల్చర్ పనులపై ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. 2022-2023కు సంబంధించి ఉపాధి కూలీలకు అధిక పని దినాలు కల్పించినందుకు ఇటీవల ఉత్తమ అవార్డు అందుకున్న టెక్నికల్ అసిస్టెంటు అదిల్, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతును సన్మానించారు. ఏపీఓ షబ్బీర్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులు రోజూ వచ్చేలా చూడండి

గుత్తి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు రోజూ వచ్చేలా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి పేర్కొన్నారు. బుధవారం జక్కలచెరువు, గాజులపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కేంద్రాలలో రికార్డులను ఆమె పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

గుత్తి: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విలేకరులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు.. విలేకరులు సునీల్, రఫీ ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న రహంతుల్లా హోటల్లో టీ తాగడానికి రోడ్డు దాటుతుండగా గాంధీ సర్కిల్ వైపు నుంచి ఆర్‌ఎస్ వైపు వెళుతున్న బైక్ వేగంగా వచ్చి వారిని ఢీ కొంది. ప్రమాదంలో సునీల్‌కు ఎడమ భుజం వద్ద విరిగింది. రఫీకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం ఇద్దరినీ అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, సీవీ రంగారెడ్డితోపాటు విలేకరులు బాధితులను పరామర్శించారు.

సేవాగఢ్‌లో జగదాంబ మండల దీక్షలు ప్రారంభం

గుత్తి రూరల్: సేవాగఢ్‌లో మాతా జగదాంబ దేవి మండల దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచి అర్చకుడు మారుతీప్రసాద్ మండల దీక్షలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. తగరకుంట కేకే తండా, పామిడి మండలం రామగిరి ఎగువ తండాకు చెందిన భక్తులు 19 మంది మాలగురు రాజేంద్ర ప్రసాద్ నాయక్, రచయిత ఎస్‌ఎస్.కృష్ణానాయక్ ఆధ్వర్యంలో మాతా జగదాంబ మాల ధరించారు. బీదర్‌కు చెందిన సుమారు 50 మంది భక్తులు సంత్ సేవాలాల్, మాత జగదాంబను దర్శించుకున్నారు.

బహుమతుల ప్రదానం

తాడిపత్రి టౌన్: స్థానిక మెయిన్ బజార్‌లోని కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో బుధవారం భగవద్గీత పోటీ విజేతలకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తలుపుల సురేంద్రనాథ్, కమిటీ సభ్యులు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. పోటీల్లో ఏడుగురు విజేతలుగా నిలిచినట్లు సురేంద్రనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.